క్లుప్తంగా

సమ్మెకు దూరంగా ఉండండి

మణుగూరు టౌన్: జాతీయ సంఘాలు తల పెట్టిన ఒక్క రోజు టోకెన్ సమ్మెకు సింగరేణి ఉద్యోగులు, కాంట్రాక్ట్ ఉద్యోగులు దూరంగా ఉండాలని ఏరియా జీఎం దుర్గం రాంచందర్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం ఆయన మాట్లాడుతూ... 2023–24 ఆర్థిక సంవత్సరం దగ్గర పడుతున్న క్రమంలో ఉత్పత్తి లక్ష్యాలు సాధించే దిశగా సింగరేణి వెళ్తున్న తరుణంలో సమ్మె వలన ఉత్పత్తికి అంతరాయం ఏర్పడు తుందన్నారు. బొగ్గు రవాణాలో ఆటంకం కల గకుండా ఉండాలన్నా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా జరగాలన్నా సమ్మెకు దూరంగా ఉండాలన్నారు.

నిబంధనల ప్రకారం ప్రిన్సిపాల్‌ను నియమించాలి

భద్రాచలంటౌన్: కాకతీయ యూనివర్సిటీ, ఎన్‌సీటీ నియమ నిబంధనల ప్రకారం భద్రాచలం గిరిజన బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్‌ను నియమించాలని గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు పాయం సత్యనారాయణ అన్నారు. స్థానిక ఐటీడీఏ ప్రాంగణంలో విద్యార్థి విభాగం రాష్ట్ర కన్వీనర్ ఇర్పా ప్రకాష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐటీడీఏ అధికారులు నిర్లక్ష్యంగా కనీస విద్యార్హత లేని వారిని గిరిజన బీఈడీ కళాశాలకు ప్రిన్సిపాల్‌గా నియమించారని ఆరోపించారు. ముత్తవరపు జానకిరామ్, చింత జనార్ధన్, మడకం చిట్టిబాబు, రాజశేఖర్, ఇర్పా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

మిత్రుడి కుటుంబానికి చేయూత

అశ్వాపురం: బాధిత కుటుంబానికి చిన్ననాటి మిత్రులు బుధవారం చేయూతనందించారు. మండల పరిధిలోని తురుములగూడెం తండా గ్రామానికి చెందిన తేజావత్ శంకర్ కుమార్తె హరిణి లంఫోబ్లాస్టిక్ లుకేమియా వ్యాధితో బాధపడుతుండగా చికిత్సకు డబ్బు లేక బాధిత కుటుంబం ఇబ్బంది పడుతోంది. వారి దీనగాథ మంగళవారం 'ఆదుకోండి' శీర్షికన సాక్షిలో ప్రచురితమైంది. ఈ మేరకు స్పందించిన శంకర్ చిన్ననాటి మిత్రుడు జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఐటీ సెల్‌లో కానిస్టేబుల్‌గా పని చేస్తున్న విజయ్ తన మిత్రుల సహాయంతో రూ.27,500 సేకరించి శంకర్‌కు అందజేశారు.

సమ్మె నోటీసు అందజేత

భద్రాచలంఅర్బన్: ఈ నెల 16న జరిగే దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యదర్శి కంభంపాటి సురేష్ కుమార్, హోటల్ అసోసియేషన్ కార్యదర్శి వాసు, ఆర్టీసీ డీఎం, మినీ హోటల్స్ యూనియన్ అధ్యక్షుడు జిందా, పట్టణంలోని అన్ని పెట్రోల్ బంక్ యజమానులకు సమ్మె నోటీసులను బుధవారం అందజేశారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏజే రమేష్, సీపీఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సరెళ నరేష్, ఎస్‌కె.అజీమ్, శివ ప్రశాంత్, సీఐటీయూ పట్టణ కన్వీనర్ ఎంబి.నర్సారెడ్డి, వైవి రామారావు పాల్గొన్నారు.
దేశవ్యాప్తంగా శుక్రవారం నిర్వహించే సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏజే.రమేష్ అన్నారు. ఈ మేరకు సమ్మె స్ట్రీట్ కార్నర్ మీటింగ నిర్వహించి వినతిపత్రాలపై కార్మికుల సంతకాలు చేశారు. జిల్లా సహాయ కార్యదర్శి యం.బీ.నర్సారెడ్డి, వెంకట రామారావు, అర్జున్, నరసింహారావు, శ్రీనివాస్, సాయి, పాల్గొన్నారు.

తుడుందెబ్బ మద్దతు

గుండాల: 16న నిర్వహించనున్న సమ్మెకు తుడుందెబ్బ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని, కార్మికులు రైతులు వ్యాపారస్తులు సహకరించి ఈ బంద్ ను విజయవంతం చేయాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ పొలిట్‌బ్యూరో సభ్యులు కోడెం వెంకటేశ్వర్లు సమావేశంలో అన్నారు.

దమ్మపేట: రైతులపై కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలకు నిరసనగా, సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని గండుగులపల్లి గ్రామంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. దేశ వ్యాప్తంగా ఈ నెల 16న నిర్వహించనున్న గ్రామీణ బంద్ కార్యక్రమంలో కార్మికులు, కర్షకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఆదినారాయణ, బొంత కుమార్, వెంకటేష్, బాలాజీ, ఐఎస్‌టీయూసీ మండలాధ్యక్షుడు కుమార్ పాల్గొన్నారు.

బూర్గంపాడు: సమ్మెను విజయవంతం చేయాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు వైఎస్‌రెడ్డి సారపాకలోని తాళ్లగొమ్మూరులో జరిగిన సమావేశంలో కోరారు. రామకృష్ణ, సన్నీ, సుకుమార్, లక్ష్మణ్, సారయ్య, మంగ్లీ, రాము, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

దుమ్ముగూడెం: గ్రామీణ భారత్‌బంద్‌ను విజయవంతం చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు ములకపాడులోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కోరారు. పార్టీ మండల కార్యదర్శి పుల్లయ్య, వంశీకృష్ణ, మర్మం చంద్రయ్య, శ్రీనివాస్, కాకా కృష్ణ, చంటి పాల్గొన్నారు.

సన్మానం..

భద్రాచలంఅర్బన్: వ్యయప్రయాసాలకు ఓర్చి మిద్దెతోట పెంపకాన్ని చేపట్టిన ఉప్పాడ రాంప్రసాద్ రెడి లావణ్య, కుటుంబరావు– రామలక్ష్మి దంపతులను గ్రీన్ భద్రాద్రి సభ్యులు బుధవారం ఘనంగా సత్కరించారు. గ్రీన్ భద్రాద్రి కార్యదర్శి శ్రీరంగం సంపత్, కోశాధికారి విష్ణు మొలకల, సుబ్రహ్మణ్యం, గౌరవాధ్యక్షులు జి.ఎస్. శంకర్‌రావు, భూపతిరావు, అబ్రహం, కృష్ణార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

గృహజ్యోతికి కసరత్తు..

- భద్రాచలంలో 31 వేల విద్యుత్ కనెక్షన్లు
- ఇందులో 8 వేల మంది 200 యూనిట్ల లోపే విద్యుత్ వాడకం
- వినియోగదారుల వివరాల సేకరణ
- నేటితో ముగియనున్న సర్వే


వివరాలు నమోదుకు పొందుపర్చిన సాఫ్ట్‌వేర్


వినియోగదారుల వివరాలు సేకరిస్తున్న అధికారులు

భద్రాచలంఅర్బన్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీల్లో గృహజ్యోతి పథకంలో భాగంగా ప్రతీ ఇంటికి 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా అందిస్తామని హామీనివ్వడం తెలిసిందే. దీనికి అర్హులు ఎవరన్న దానిపై సర్వత్రా ఉత్కంఠత నెలకొంది. ప్రక్రియలో భాగంగా భద్రాచలం పట్టణంలో 200లోపు విద్యుత్ యూనిట్లు ఖర్చు చేసే వినియోగదారుల వివరాలను సేకరించి అప్‌లోడ్ చేయాలని అధికారులు ఆదేశించారు. దీంతో చేపట్టిన సర్వే గురువారం ముగియనుంది. వినియోగదారుల తెల్లరేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, సెల్‌ఫోన్ నంబర్లను అధికారులు సేకరిస్తున్నారు. భద్రాచలం పట్టణంలో 31 వేల గృహ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. ఇందులో 8 వేల మంది వరకు 200 యూనిట్ల విద్యుత్‌ను వినియోగిస్తారని అధికారులు చెప్పారు. ఇటీవల ప్రజాపాలనలో భాగంగా భద్రాచలంలో 12,900 మంది దరఖాస్తు చేసుకోగా అందులో గృహజ్యోతి పథకం అమలు చేయాలని కోరుతూ వచ్చిన దరఖాస్తులు ఎంత సంఖ్యలో ఉంటాయని అనే దానిపై అధికారులు ఎదురుచూస్తున్నారు.

200 యూనిట్లు దాటితే..?

200 యూనిట్ల వరకు విద్యుత్ వినియోగించిన వారికి మాత్రమే గృహజ్యోతి పథకం అమలు చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఒక వేళ 200 యూనిట్లు దాటినా, అంతకుమించి యూనిట్లు వాడితే వచ్చిన బిల్లు మొత్తం వినియోగదారుడు చెల్లించాలా.. లేదా.. పూర్తిగా భరించాలా అన్న సందేహాలు ప్రజల నుంచి వ్యక్తమవుతున్నాయి. కాగా ఇందుకు సంబంధించి విధివిధానాలకు సంబంధించిన సమాచారం అందాల్సి ఉంది.

ఎక్కువ ఇళ్లు ఉంటే..?

గృహజ్యోతి పథకం విషయంలో గ్రామీణ ప్రాంతాల్లో ఇంటికో మీటర్ ఉంది. సదరు ఇంటి యజమానికి ఈ పథకం వర్తింపజేసినా ఎలాంటి సమస్య ఉండదు. భద్రాచలం పట్టణానికి వస్తే మాత్రం ఈ విషయమై అంతుచిక్కని పరిస్థితి ఉంది. ఇక్కడ కొంత మందికి రెండు, మూడు ఇళ్లలు ఉన్న పరిస్థితి కూడా ఉంది. ఒకవేళ అలా ఉంటే కనుక మీటర్ల సంఖ్య ఎక్కువగానే ఉంటాయి. ఎందుకంటే ప్రతీ ఇంటికి వేరు వేరు పోర్షన్లు ఉంటాయి కనుక ప్రతీ పోర్షన్‌కి మీటర్ తప్పనిసరి కదా. అయితే ఇందులో బతుకుదెరువు కోసం వచ్చిన వారు తదితరులు అద్దెకుంటారు. ఇలాంటి వారికి పథకం ఏ విధంగా అమలు చేయబోతున్నారనే ప్రశ్న తలెత్తుతోంది. సుమారుగా వారు నివసిస్తున్న అన్ని పోర్షన్లుకి మీటర్లన్నీ సదరు యజమానుల పేరిటే ఉంటాయి. కాగా భద్రాచలం పట్టణంలో అద్దెకు ఉంటున్న వారి వివరాలను సైతం అధికారులు సేకరిస్తుండగా వారికి సైతం గృహజ్యోతి అమలుతో లబ్ధి చేకూరనుంది.

సిబ్బందికి సహకరించాలి..



మీటర్ రీడింగ్‌తో పాటు తెల్లరేషన్ కార్డు, ఆధార్ కార్డు అప్‌లోడ్ చేసి లింక్ చేయమని సిబ్బందిని ఆదేశించాం. ఈ మేరకు రీడింగ్ మిషన్లలో సాఫ్ట్‌వేర్ అప్‌లోడ్ చేశాం. లబ్ధిదారుల ఎంపిక కోసమే వాటిని మీటర్ నంబరుతో లింక్ చేస్తున్నాం. మీటర్ రీడింగ్‌కు వచ్చే సిబ్బందికి ప్రజలు సహకరించి రేషన్ కార్డు, ఆధార్ కార్డు వివరాలు తెలియజేయాలి. – వేణు, ఏడీఈ, భద్రాచలం

వివరాలను అప్‌లోడ్ చేస్తున్నాం



పట్టణంలో 31 వేలు గృహ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. వినియోగదారుల రేషన్ కార్డు, ఫోన్ నంబర్, ఆధార్‌కార్డు వివరాలు అప్‌లోడ్ చేస్తున్నాం. 200 యూనిట్లలోపు ఎంతమంది ఉన్నారనే వివరాలు సేకరిస్తున్నాం. ఒక నెల 200లోపు యూనిట్లు వాడి, మరో నెల 220 యూనిట్ల విద్యుత్ ఖర్చు చేస్తే ఏమిటనే విధివిధానాలు ఖరారు కాలేదు. – జీవన్‌కుమార్, డీఈ, భద్రాచలం

మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

- ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు


విద్యార్థులతో ఎమ్మెల్యే వెంకట్రావు

దుమ్ముగూడెం: గిరిజన విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఆయన డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని కొత్తపల్లి గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులను అందిస్తున్న మెనూను పరిశీలించారు. పాఠశాల ఆవరణలో ఆయన మొక్కలు నాటారు. ఈ కార్యాక్రమంలో పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు లక్ష్మణరావు, ఉపాధ్యాయులు కారం సర్వేశ్, హరికృష్ణ, బట్టా ప్రసాద్, ప్రాప్ సింగ్, ముర్రం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన..

మండలంలోని కొత్తపల్లి, మారాయిగూడెం గ్రామ పంచాయతీల్లో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే వెంకట్రావు శంకుస్థాపనలు చేశారు. మారాయిగూడెం పంచాయతీలోని పత్తిపాక గ్రామంలో గ్రావెల్‌రోడ్డు నిర్మాణం, సమ్మక్క సారలమ్మ గుడికి వెళ్లే మార్గంలో నిర్మించనున్న రహదారి పనులు ప్రారంభించారు. కొత్తపల్లి గ్రామంలో లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ, దాతల సహకారంతో నిర్మించిన కమ్యూనిటీ హాలును ప్రారంభించారు. ఎంపీటీసీ పూసం ధర్మరాజు, బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కనితి రాముడు మాజీ సర్పంచ్ రేసు వెంకటేశ్వరరావు, అపకా ఈర్రాజు, ముర్రం వీరభద్రం, కల్లూరి ఆదినారాయణ, అపకా శ్రీను, కారం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జంతువులను వేటాడితే చర్యలు


అవగాహన కల్పిస్తున్న డీఆర్‌ఓ అరుణ

పినపాక: అడవుల్లోని వన్యమృగాలను వేటాడితే కఠిన చర్యలు తప్పవని డీఆర్‌ఓ అరుణ అన్నారు. ఈ మేరకు బుధవారం మండల పరిధిలోని వలస దివాసి గ్రామాలలో అటవీ శాఖ అధికారులతో కలిసి పర్యటించారు. ఆదివాసీలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. విద్యుత్ తీగలు, ఆయుధాలతో వన్యప్రాణాలను వేటాడితే వన్య ప్రాణి సంరక్షణ చట్టం 1972 ప్రకారం శిక్షిస్తామన్నారు. జంతువులను ఎవరైనా వేటాడితే తమకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అటవీ సిబ్బంది పాల్గొన్నారు.

వందశాతం ఫలితాలు సాధించాలి

అశ్వారావుపేటరూరల్: పదో తరగతి వార్షిక పరీక్షల్లో వంద శాతం ఫలితాలు సాధించేలా విద్యార్థులను తీర్చిదిద్దాలని భద్రాచలం ఐటీడీఏ డీడీ మణెమ్మ అన్నారు. మండలంలోని సున్నంబట్టి, పెదవాగు ప్రాజెక్టులోగల ఐటీడీఏ ఆశ్రమ పాఠశాలలను ఆమె బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు, ఇతర రికార్డులను తనిఖీ చేశారు. ఆమె చేతుల మీదుగా ఆశ్రమ పాఠశాల ఆవరణలో మొక్క నాటారు.హెచ్‌ఎం బాలు నాయక్, ఉపాధ్యాయులు రాంబాబు, అశోక్, రమాకుమారి ఉన్నారు.

ప్రజాసేవకు అంకితం

మణుగూరు టౌన్: రెండు సార్లు ఎంపీటీసీగా, మాజీ సర్పంచుగా కృష్ణకుమారి ప్రజా సేవకే అంకితమైన గొప్ప నాయకురాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు అన్నారు. బుధవారం పగిడేరులోని కృష్ణకుమారి కుటుంబాన్ని సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్యలతో కలిసి పరామర్శించారు. పరామర్శించిన వారిలో నాయకులు మచ్చ వెంకటేశ్వర్లు, నెల్లూరి నాగేశ్వరరావు, రాములు, కృష్ణకుమారి కుటుంబ సభ్యులు కుంజా బాబురావు, రాజా సీపీఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు సత్రపల్లి సాంబశివరావు, పాపయ్య, రవీందర్, రాజు పాల్గొన్నారు.

సమస్యలపై దృష్టి పెట్టాలి

అశ్వారావుపేటరూరల్: గ్రామ పంచాయతీల ప్రత్యేకాధికారులు ప్రజా సమస్యలపై దృష్టి సారించి వాటిని పరిష్కరించాలని ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్మూర్తి అన్నారు. మండలంలోని పేరాయిగూడెం గ్రామ పంచాయతీలో బుధవారం ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాల్లో డీఎల్‌పీవో రాజీవ్‌కుమార్‌తో కలిసి పాల్గొన్నారు. వాలీబాల్ పోటీలను ప్రారంభించి విజేతలకు బహుమతులు, జ్ఞాపికలను పంపిణీ చేశారు. తహసీల్దార్ కృష్ణ ప్రసాద్, ఎంపీడీవో శ్రీనివాసరావు, కార్యదర్శులు హరికృష్ణ, శ్రీరామ్మూర్తి పాల్గొన్నారు.

రోడ్లపై చెత్తాచెదారం వేస్తే చర్యలు

ప్రధాన రహదారులు, మురుగు నీటి కాల్వల్లో దుకాణాలదారులు చెత్తాచెదారాన్ని వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డీఎల్పీఓ, అశ్వారావుపేట మేజర్ పంచాయతీ ప్రత్యేకాధికారి రాజీవ్ కుమార్ హెచ్చరించారు. ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాల్లో భాగంగా ఆయన స్థానిక షిరిడిసాయినగర్ ప్రాంతంలో జరిగిన ప్రత్యేక పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో సీతారామరాజు, కార్యదర్శి హరికృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

రాజ్యసభకు ఎంపికపై సంబురాలు

అశ్వారావుపేటరూరల్: మాజీ కేంద్ర మంత్రి రేణుకా చౌదరిను రాజ్యసభ సభ్యురాలుగా ఎంపిక చేయడంపై బుధవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. నాయకులు ఆలపాటి రాము, సుంకవల్లి వీరభద్రరావు, సత్యనారాయణ చౌదరి, నార్లపాటి రాములు, కట్రం స్వామి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ అరెస్ట్ అప్రజాస్వామికం

బూర్గంపాడు: బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ అక్రమ అరెస్ట్ అప్రజాస్వామికమని పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేసుపాక వెంకటరమణ అన్నారు. బుధవారం సారపాక ప్రధానకూడలిలో బీఎస్పీ ఆధ్వర్యంలో ప్రవీణ్‌కుమార్ అరెస్ట్‌ను నిరసిస్తు ఆందోళన చేపట్టారు. దామోదర్, ఇల్లందుల శేషు, సింగరాజు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఆదివాసీ చట్టాలపై చిన్నచూపు తగదు

చర్ల: ఆదివాసీ చట్టాలపై అధికారుల చిన్నచూపు తగదని ఆదివాసీ సంక్షేమ పరిషత్ డివిజన్ అధ్యక్షుడు సోంది మల్లదొర అన్నారు. బుధవారం చర్లలో జరిగిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఏజెన్సీలో ఆదివాసీలకు రక్షణ కవచంగా ఉన్న చట్టాలను అమలు చేయడంతో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఈ సమావేశంలో శ్యామల సురేష్, కిరణ్, రాజు, నాగార్జున, సాగర్, వేణు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

చర్ల రూరల్ : మండలంలోని కలివేరు గ్రామంలో జ్వరాలు అదుపులోనే ఉన్నాయని సత్యనారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని దివ్య నయన తెలిపారు. బుధవారం వైద్యసిబ్బంది గ్రామంలోని ఇంటింటికి వెళ్లి సర్వే చేసి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అవగాహన కల్పించారు. జ్వరాలు తగ్గినప్పటికీ కాళ్ల నొప్పులతో బాధపడుతున్నారని సిబ్బంది తెలిపారు. హెల్త్ అసిస్టెంట్లు సుజాత, విజయ, లక్ష్మి, ఆశలు ఉమాదేవి, లక్ష్మీబాయి, అనూష, వరలక్ష్మి పాల్గొన్నారు.

బాధ్యతలు చేపట్టిన అధికారులు..


తహసీల్దార్ సూర్యనారాయణ


ఎంపీడీఓ గా రామకృష్ణ..

పినపాక: మండల అభివృద్ధి అధికారిగా రాఘవరపు రామకృష్ణ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన ఆయనకు ఎంపీపీ గుమ్మడి గాంధీ, ఎంపీఓ వెంకటేశ్వరరావు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా మండల తహసీల్దారుగా టి.సూర్యనారాయణ బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన సూర్యనారాయణకి అధికారులు, సిబ్బంది స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు.

బూర్గంపాడు తహసీల్దార్, ఎంపీడీఓ..


తహసీల్దార్ ముజాహిద్..


ఎంపీడీఓ జమలారెడ్డి

బూర్గంపాడు: బూర్గంపాడు మండల తహసీల్దార్‌గా ఎండీ ముజాహిద్, ఎంపీడీఓగా కుడుముల జమలారెడ్డి బుధవారం బాధ్యతలు చేపట్టారు. బదిలీపై వచ్చిన తహసీల్దార్ ముజాహిద్‌కు, ఎంపీడీఓ జమలారెడ్డికి కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికారు.

ములకలపల్లి ఎంపీడీఓగా భారతి..

ములకలపల్లి: ములకలపల్లి ఎంపీడీఓగా బి.భారతి బాధ్యతలు స్వీకరించారు.


ఎంపీడీఓ మహాలక్ష్మి..

అన్నపురెడ్డిపల్లి: అన్నపురెడ్డిపల్లి ఎంపీడీఓగా మహాలక్ష్మి బాధ్యతలు స్వీకరించారు. ఎంపీడీఓ మహాలక్ష్మికి పలువురు ప్రజాప్రతినిధులు, కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.


ఎంపీడీఓ రవీంద్రరెడ్డి

దమ్మపేట: మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓగా భీంరెడ్డి రవీంద్రరెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఎంపీడీఓకు పలువురు ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు అభినందనలు తెలిపారు.


చర్ల రూరల్: ఎంపీడీఓకు సన్మానం

చర్ల ఎంపీడీఓగా ఈదయ్య...

చర్ల రూరల్: చర్ల ఎంపీడీఓగా కె.ఈదయ్య బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు చేపట్టిన ఎంపీడీఓను ఎంపీపీ జి.కోదండరామయ్య, కార్యాలయ సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిసి అభినందించారు.


తహసీల్దార్ జగదీశ్వర్..


ఎంపీడీఓ అశోక్

చండ్రుగొండ : బదిలీలపై ఇక్కడకు వచ్చిన మండల అధికారులు బాధ్యతలు చేపట్టారు. తహసీల్దార్ గడ్డం జగదీశ్వర్, ఎంపీడీఓ బీ అశోక్ బాధ్యతలు స్వీకరించారు.


తహసీల్దార్ నరేష్

కరకగూడెం: మండల తహసీల్దార్‌గా సీహెచ్.నరేష్ స్థానిక తహసీల్లో బాధ్యతలు స్వీకరించారు. మండలంలో అన్ని వేళలా అందుబాటులో ఉంటూ ప్రభుత్వ నిబంధనలు మేరకు విధులు నిర్వహిస్తానన్నారు.

చర్ల సీఐగా రాజువర్మ...


చర్ల సీఐగా రాజువర్మ..

చర్ల: చర్ల సీఐగా ఎ.రాజువర్మ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ రాజువర్మ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు శక్తివంచన మేర కృషి చేస్తానన్నారు.

అశ్వారావుపేట ఎస్సైగా శ్రీను..


ఎస్సై శ్రీను..

అశ్వారావుపేటరూరల్: అశ్వారావుపేట ఎస్సైగా ఎస్.శ్రీను బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని అన్నారు.

ఎల్‌ఓసీ అందజేత


ఎల్‌ఓసీ అందిస్తున్న ఎమ్మెల్యే జారే

చండ్రుగొండ : బాధిత మహిళకు వైద్యచికిత్స నిమిత్తం ప్రభుత్వం నుండి మంజూరైన ఎల్ఓసీని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ బుధవారం అందించారు. మండలంలోని మద్దుకూరు గ్రామానికి చెందిన తురక వీరవెంకమ్మ అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. చికిత్స నిమిత్తం ప్రభుత్వం రూ. 2.50 లక్షలు ఎల్‌ఓసీ మంజూరు చేయగా ఎల్‌ఓసీ లెటర్‌ను ఎమ్మెల్యే జారే బాధితురాలికి అందించారు. నాయకులు చిట్టంచెట్టి నవీన్ పాల్గొన్నారు.

ఉపవాస దీక్షలు ప్రారంభం

చర్ల: చర్ల మండలంలో భస్మ బుధవారం ప్రత్యేక ప్రార్థనలు క్రైస్తవులు బుధవారం భక్తి శ్రద్ధలతో నిర్వహించి, మండల ఉపవాస దీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో చర్చీల్లో క్రైస్తవులు ప్రార్థనలు చేపట్టారు.

ఫుట్‌పాత్ దాటొద్దు

మణుగూరు టౌన్: ఫుట్‌పాత్ దాటి వ్యాపారం చేస్తే ఉపేక్షించేది లేదని, కేసులు నమోదు చేసి జరిమానాలు విధిస్తామని మణుగూరు పోలీస్, మున్సిపాలిటీ సిబ్బంది హెచ్చరించారు. పట్టణంలోని పలువురు వ్యాపారులు, తోపుడు బండ్లు రోడ్డుపై వ్యాపారం చేస్తున్న వారికి బుధవారం కౌన్సెలింగ్ నిర్వహించారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

అశ్వారావుపేటరూరల్: రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలైన ఘటన బుధవారం మండలంలోని నారంవారిగూడెం కాలనీ వద్ద చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం .. ఏపీలోని ఏలూరు జిల్లా ద్వారకా తిరుమల మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన పోలిన నారాయణరావు, పంపర్ల నాగరాజు మేడారం వెళ్లి వస్తుండగా రోడ్డుపైకి వచ్చిన జేసీబీ అదుపుతప్పి వారి బైక్‌ను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో వారు గాయపడగా గమనించిన స్థానికులు చికిత్స నిమిత్తం తరలించారు.

రైతులపై దాడులు సరికాదు

చర్ల: సమస్యల పరిష్కారానికి పంజాబ్ హర్యానా సరిహద్దుల్లో శాంతియుతంగా ఆందోళన నిర్వహించేందుకు వచ్చిన రైతులపై కేంద్ర బలగాలు దాడులకు దిగడం సరికాదని సీపీఐ ఎంఎల్ నాయకులు ముసలి సతీష్ అన్నారు. బుధవారం మండలంలోని బట్టిగూడెంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నరేష్, భీమరాజు, నాగరత్నం, జాన్సీ, రూపా, రోజా, కమల, సమ్మక్క పాల్గొన్నారు.

కుష్ఠు నివారణపై అవగాహన

మణుగూరు రూరల్: మండలపరిధిలోని పలు గ్రామాల్లో, పాఠశాలల్లో మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం కుష్ఠు వ్యాధి నివారణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పీహెచ్‌సీ వైద్యాధికారి శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నియమాలు పాటించాలి

భద్రాచలంఅర్బన్: మద్యం సేవించి వాహనాలు నడిపినా, ట్రాఫిక్ నియమాలు పాటించకుండా ప్రమాదాలకు కారణమైతే కఠిన చర్యలు తీసకుంటామని భద్రాచలం ట్రాఫిక్ ఎస్సై శ్రీనివాస్ హెచ్చరించారు. డ్రంకెన్‌డ్రైవ్, ట్రాఫిక్ నియమాలు పాటించని వాహనాదారులకు వారి కుటుంబ సభ్యుల సమక్షంలో బుధవారం స్థానిక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో కౌన్సెలింగ్ నిర్వహించారు. ఏఎస్సై శ్రీనివాస్, వేంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

చెడు వ్యసనాలకు బానిస కావొద్దు

అశ్వాపురం: యువత చెడు వ్యసనాలకు బానిస కావద్దని తహసీల్దార్ స్వర్ణలత అన్నారు. మండల పరిధిలోని మొండికుంట, మల్లెలమడుగు గ్రామ పంచాయతీల్లో బుధవారం ప్రత్యేక అధికారి, తహసీల్దార్ స్వర్ణలత పర్యవేక్షణలో క్రీడా పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఎంపీటీసీలు కమటం నరేష్, రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శులు జ్యోతి, ప్రవీణ్ ఉన్నారు.

అమర జవాన్లకు నివాళి

చర్ల: పుల్వామాలో ఉగ్రవాదులు జరిపిన దాడిలో అమలురైన అమర జవానులకు బుధవారం చర్లలో ఘనంగా నివాళులిర్పించారు. స్థానిక గురుదేవ్ విద్యాలయం ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన కార్యాక్రమంలో నివాళులర్పించారు. సీఐ రాజువర్మ, సీఆర్‌పీఎఫ్ 141 బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ రాజ్‌కుమార్ మాట్లాడగా ఎస్సైలు టీవీఆర్ సూరి, నర్సిరెడ్డి, ప్రిన్సిపాల్ హెచ్‌జీవీ గిరిప్రసాద్, పాల్గొన్నారు.


అమర జవాన్లకు నివాళులర్పిస్తున్న దృశ్యం

దుమ్ముగూడెం: సరిహద్దున ఉన్న సుకుమా జిల్లాలోని కిష్టారంలో గల సీఆర్‌పీఎఫ్ 212 బెటాలియన్ క్యాంపులో బుధవారం పుల్వామా అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యాక్రమంలో సీఆర్‌పీఎఫ్ 212 బెటాలియన్ అధికారులు, జవాన్లు సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా వసంత పంచమి

సరస్వతి అమ్మవారు పుట్టిన రోజు పురస్కరించుకుని వసంత పంచమి వేడుకలు బుధవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాలకు భక్తులు పోటెత్తారు. భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు నిర్వహించారు. చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహించారు. – సాక్షి నెట్‌వర్క్


ములకలపల్లి : సామూహిక అక్షరాభ్యాసం


భద్రాచలంటౌన్: హోమపూజలు..


మణుగూరు టౌన్: పూజలు చేస్తున్న భక్తులు


బూర్గంపాడు: సరస్వతీదేవి విగ్రహం వద్ద పూజలు..